మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

శనివారం 9 డిసెంబర్ 2023 పేజీలు 08


## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన సంపత్ కుమార్



అల్లంపూర్ మేజర్ న్యూస్:

తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి గా ఎనుముల రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత శుక్రవారం రోజు , కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దీక్షగా తీసుకువెళ్లాలని జోగులాంబ అమ్మవారు బాల బ్రహ్మేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు అన్ని విధాల మంచి జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను విజయవంతంగా ప్రజలకు అందే విధంగా కృషి చేద్దామని తెలిపారు.

# జోగులాంబ ఆలయానికి తరలివచ్చిన భక్తులు

- కార్తీక దీపాలను వెలిగించిన మహిళలు
- కుంకుమార్చన పూజలు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



అల్లంపూర్ మేజర్ న్యూస్: అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో చివరి కార్తిక శుక్రవారం కావడంతో ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ దూర ప్రాంతాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ అమ్మవారి ఆలయాల ముందు మహిళలు కార్తీక దీపాలను భక్తిశ్రద్ధలతో వెలిగించారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో భక్తులు అభిషేకాలు స్పర్శ దర్శనం, జోగులాంబ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు అమ్మవారికి ఒడిబియాల మొక్కలు కోరికలను తీర్చుకున్నారు. తుంగభద్రా నదిలోని భక్తులు నదికి ప్రత్యేక పూజలు చేసి కార్తీక దీపాలను వెలిగించి తుంగభద్రా నదిలో వదిలేశారు. నెల రోజులపాటు కార్తీకమాసాలను భక్తులు అమ్మవారి స్వామి వారి ఆలయాలలో వెలిగిస్తున్న సందర్భంగా చివరి శుక్రవారం కావడంతో కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీకమాసాలలో అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యం చేసుకున్న పుణ్యఫలమని భక్తుల కోరిక నమ్మకం. మిగతా 2లో

### ప్రజలు ఓట్లు వేయకపోతే

# కక్ష సాధింపు చర్యలా.!?

- ఫర్నిచర్, రేకుల షెడ్డును సైతం తీసుకెళ్లిన నిరంజన్ రెడ్డి..
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పోలీసుల భద్రత ఏది..?
- మాజీ మంత్రి అవినీతి, అక్రమాలపై విచారణ చేసి ప్రజాధనాన్ని కాపాడాలి
- నిరంజన్ రెడ్డిపై ధ్వజమెత్తిన రాచాల..





వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:

వనపర్తి నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేయలేదన్న కారణంతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల కోసం వేసిన షెడ్లను, పర్నిచర్లను తీసుకపోయి కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని కాంగ్రెస్ నేత రాచాల యుగందర్ గౌడ్ మండిపడ్డారు. శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఆర్ అండ్‌బీ ఎఈ సమక్షంలో రాచాల పరిశీలించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫర్నిచర్, రేకుల షెడ్డులను తీసుకెళ్లుతున్నారని ప్రజల నుంచి వచ్చిన సమా చారం మేరకు ఆర్ అండ్ బీ ఏఈ సమక్షంలో పరిశీ లించడం జరిగిందని ఆయన తెలిపారు. మిగతా 2లో

# డబుల్ బెడ్‌రూంలు, దళిత బంధు అక్రమాలపై యంఎల్‌ఏ ఆరా?

- పాలమూరు మున్సిపాల్టీ అక్రమాలపైన నిఘా
- బెంబేలెత్తుతున్న అక్రమార్కులు, దళారులు
- మాజీ మంత్రికి అంటకాగిన అధికారులపైన దృష్టి



మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ : టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రభుత్వ పథకాలైన డబుల్‌బెడ్రూం ఇళ్ళు, దళితబంధు పథకంలో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలపై మహబూబ్‌నగర్ యంఎల్‌ఏ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. దాదాపు 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న టిఆర్‌యస్ పార్టీ పాలకులు అధికారులను గుప్పిట్లో పెట్టుకొని ప్రభుత్వ పథకాల్లో నిబంధనలు గాలికి వదిలి ఇష్టారాజ్యంగా లబ్దిదారులను ఎంపిక చేసిన విషయంపై తాజా యంఎల్‌ఏ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి వాకబ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. వాస్తవానికి అర్హులైన లబ్దిదారులకు పైన పేర్కొన్న పథకాలు అమలు జరగాలి. డబుల్ బెడ్‌రూం విషయంలో బలహీన వర్గాలకు, నిరుపేదలకు ఇళ్ళు కెటాయించాలి. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో దివిటీపల్లి, వీరన్నపేట, మౌలాలి గుట్ట, ఆదర్శ కాలని ప్రాంతాలలో నిర్మించిన డబుల్ బెడ్రం ఇళ్ళలలో కెటాయింపులు ఏ విధంగా జరిగాయి అనే విషయంపై యంఎల్‌ఏ యెన్నెం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. అప్పటి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు మున్సిపల్ కౌన్సిలర్లకు, స్థానిక టిఆర్‌యస్ నేతలకు వారి కనుసన్నల్లో మెలిగిన అనుచరులకు ఏ విధంగా డబుల్ బెడ్రూంలు కెటాయించారో పూర్తి సమాచారం తెలుసుకొనేందుకు యంఎల్‌ఏ దృష్టి పెట్టారు. మిగతా 2లో

## హనుమాన్ స్వాములకు భిక్ష అన్న ప్రసాదాలు ఏర్పాటు



తెలకపల్లి మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన అమాన్ గత పది సంవత్సరాలుగా మండల కేంద్రంలోని హనుమాన్ మాలాధారణ స్వాములకు బిక్ష( అన్న ప్రసాదాలను) ఏర్పాటుచేసి అందరి మన్నలను పొందుతున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో హనుమాన్ మాలాధారణ స్వాములకు బిక్షా అన్న ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ మాలాధారణ స్వాములకు బిక్షను (అన్న ప్రసాదాలను) ఏర్పాటు చేసి వారి ఆశీర్వాదం తీసుకోవడం వలన నాకు నా కుటుంబానికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

## నిశ్చితార్థానికి హాజరైన కౌకుంట్ల మండల నాయకులు



కౌకుంట్ల మేజర్ న్యూస్: కౌకుంట్ల మండలానికి చెందిన మురళీధర్ రెడ్డి కుమారుని నిశ్చితార్థానికి హాజరైన ఎంపీటీసీ కిష్టన్న మరియు కిషన్ రావు, జహంగీర్, సాంబశివుడు, బురాన్, చంద్రుడు, లాజర్, జయన్న, తాహేర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డిని కలిసిన దేవరకద్ర మండల నాయకులు



దేవరకద్ర మేజర్ న్యూస్ : దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డిని. శుక్రవారం నాడు వారి నివాసంలో దేవరకద్ర మండలానికి చెందిన మండల నాయకులు. అంజన్ కుమార్ రెడ్డి. లక్ష్మీకాంత్ రెడ్డి. ఈశ్రంపల్లి రాఘవేందర్ రెడ్డి పెద్దరాజమురు అంజలి రెడ్డి నర్వ శ్రీనివాసులు.గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ చందు గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు.కలిసి వారిని సలవుతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# డబుల్ బెడ్‌రూంలు, దళిత బంధు అక్రమాలపై యంఎల్ఏ ఆరా?

***మొదటిపేజీ తరువాయి...*** దీంతోపాటు దళితులకు వరంగా ఉన్న దళితబంధు పథకం కింద మంజూరైన యూనిట్లు, అర్హులైన లబ్దిదారులు ఎంతమంది సక్రమంగా ఈ పథకం అందిందా? లేక మంత్రి ప్రోత్సహంతో దళితబంధు ప్రక్కదారి పట్టిందా అనే కోణంలో యంఎల్ఏ సమాచారం సేకరిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. అదే విధంగా ప్రభుత్వ పథకాలు మితిమీరి జోక్యం చేసుకున్న మంత్రి, ఆయన తమ్ముడు మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించి కబ్జా చేసిన భూముల వివరాలు కూడా తెలుసుకుంటున్నట్లు సమాచారం. దీంతో ఇటు అధికారులు, అటు దళారులు మరోప్రక్క టిఆర్‌యస్ నాయకులు బెంబేలెత్తుతున్నారు. మంత్రి అధికారంతో చెలాయించిన పెత్తనం కారణంగా ఆయనకు అంటకాగిన అక్రమ అవినీతి అధికారుల వివరాలపై కూడా స్థానిక యంఎల్ఏ యెన్నెం శ్రీనివాస్‌రెడ్డికి పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆయా శాఖల అధికారులపై కూడా ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలుస్తుంది. ఇంతకాలం మంత్రి అండదండలు చూసుకొని విర్రవీగిన అధికారులు ఇప్పుడు డైలమాలో పడ్డారు. ఊహించని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో బిఆర్‌యస్ పార్టీ అధికారం కోల్పోవడంతో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అవినీతీ అక్రమాలకు అలవాటుపడ్డ అధికారులు భయందోళనకు గురౌతున్నారు.

పాలమూరు మున్సిపాల్ అక్రమాలపై దృష్టి...

మహబూబ్‌నగర్ మున్సిపాలిటి పరిధిలోని వివిధ వార్డుల్లో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో జరిగిన అవినీతిపై యంఎల్ఏ యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ యంఎల్ఏగా యెన్నెం విజయం సాధించడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు మున్సిపాల్ పాలకులతోపాటు అధికారులు యంఎల్ఏను కలిసారు. ఈ నేపథ్యంలోనే మున్సిపల్ కమీషనర్‌గా పనిచేస్తున్న ప్రదీప్ కుమార్ మర్యాదపూర్వకంగా కొత్త యంఎల్ఏను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కమీషనర్‌కు ధన్యవాదలు తెలిపిన యంఎల్ఏ మహబూబ్‌నగర్ మున్సిపాలిటి అభివృద్ధి విషయంలో కమీషనర్‌తో పలు విషయాలు చర్చించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గడిచిన 2014 నుండి నేటి వరకు మహబూబ్‌నగర్ పట్టణంలో జరిగిన అభివృద్ధిపై పూర్తి సమాచారం అందించాలని కమీషనర్‌ను ఆదేశించిన నట్లు తెలుస్తుంది. పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి? ఏఏ పథకాల కింద అభివృద్ధి పనులు చేపట్టారు? ఇందుకు అవసరమైయ్యే నిధులు ఏ విధంగా సమకూర్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన గ్రాంట్లు, నిధుల వివరాలు ఏమిటి? అనే విషయాలపై తనకు సమగ్ర నివేధిక ఇవ్వాలని యంఎల్ఏ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి సూచించినట్లు తెలుస్తుంది. ఇందుకు కమీషనరు ప్రదీప్ కుమార్ స్పందించి సరే అని సమాధానం చెప్పినట్లు పలువురు అంటున్నారు. యంఎల్ఏ అడిగిన సమాచారం సకాలంలో కమీషనర్ అందిస్తారా? లేక సెలవుపై వెళ్ళిపోతారా? అనేది వేచి చూడాల్సిందే.

# అన్నారంలో ఫ్రైడే డ్రైడే



పానగల్ (మేజర్ న్యూస్ ):- మండల పరిధిలోని అన్నారం గ్రామంలో పానగల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామంలో తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో మురుగునీరు నిల్వ ఉంచుకోకుండా చూడాలని కుళాయిలు, తదితర వాటిలో నీటి నిల్వ ఉండటం కారణంగా వాటిలో దోమలు ఏర్పడుతాయాని తెలిపారు, దోమల కుట్టడం ద్వారా డెంగ్యూ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు వైద్య సిబ్బంది వివరించారు. గ్రామంలో అక్కడక్కడ నిల్వ ఉన్న నీటిని వైద్య సిబ్బంది పారబోశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి రామయ్య, సూపర్ వైజర్ సంతోషమ్మ, హెల్త్ అసిస్టెంట్లు రాంచందర్, రేవతమ్మ, ఆశ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, సువర్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలు ఓట్లు వేయకపోతే కక్ష సాధింపు చర్యలా.!?

***మొదటిపేజీ తరువాయి...*** సామాన్య ప్రజల కోసం వేసిన రేకుల షెడ్డులను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కనికరం లేకుండా తీసుకెళ్లారని, నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయకపోతే కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫర్నిచర్, రేకుల షెడ్డులు, ఏసిలు తీసుకుపోతుంటే అధికారులు ఏమి చేస్తున్నారని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి భద్రత ఏదని ఆయన అధికారుల పై మండిపడ్డారు. ఏ అధికారికి సమాచారం ఇచ్చి క్యాంపు కార్యాలయంలో వస్తువులు తీసుకెళ్ళాడో సంబంధిత అధికారులు తెలపాలని రాచాల డిమాండ్ చేశారు. ఇన్నాళ్ళు ప్రజలే దేవుళ్ళు, ప్రజల కోసం ఏదైనా చేస్తానని వేదాలు వల్లించి, లోపల మాత్రం ఇలాంటి చిల్లర పనులు చేయడం ఆయనకే సాధ్యమని ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్మును తీసుకుపోతుంటే ఆపాల్సిన పోలీసులే బీ ఆర్ ఎస్ కార్యకర్తల్లా వ్యవహరించారని, ఇప్పటికైనా పోలీసులు కళ్ళు తెరిచి ప్రజలకు, ప్రజా ధనానికి భద్రత కల్పించాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిందన్న విషయం గ్రహించాలని కోరారు. ప్రజా ధనాన్ని లూటి చేసిన మాజీ మంత్రి. నిరంజన్ రెడ్డిపై వెంటనే చోరీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ప్రొసీడింగ్స్ లేకుండా చెరువుల మరమ్మతులు, ఇతర పనులు చేసి ఎక్కువ బిల్లులు చేసుకుని ప్రజా ధనాన్ని దోచుకున్న విషయం నియోజకవర్గ ప్రజలకు తెలుసునని, ఆయన అవినీతిపై విచారణ చేయించి ప్రజాదనాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రస్తుత ఎమ్మెల్యేపై ఉందని అన్నారు.అవినీతి, అక్రమాలకు పాల్పడిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై విచారణ చేసి, బాధ్యులు ఎంతటి వారైనా సరే వారిని జైలుకు పంపించాలని జిల్లా ఎస్పీని రాచాల కోరారు. ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయాన్ని సందర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, కౌన్సిలర్లు సత్యం సాగర్, బ్రహ్మచారి, వెంకటేష్, సతీష్ ,శివ యాదవ్, శ్రీధర్ గౌడ్, రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

## జోగులాంబ ఆలయానికి తరలివచ్చిన భక్తులు



***మొదటిపేజీ తరువాయి...*** నవబ్రహ్మ ఆలయాలకు నిలయం అల్లంపూర్ దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ అమ్మవారు వెలసిన అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో నవబ్రహ్మ ఆలయాలు ఈ ప్రాంతంలో ఉండడం ఎంతో అదృష్టం అని భక్తుల నమ్మకం. గత 1400 సంవత్సరాల క్రితం ఈ నవబ్రహ్మ ఆలయాలు ఈ ప్రాంతంలో నిర్మించడం ఇక్కడ కోటి ఒక్క లింగం వెలసి ఉండడం ఎంతో పుణ్యం అని ఈ ప్రాంతంలో బాల బ్రహ్మేశ్వర స్వామి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజు శివలింగానికి పూజలు జరగడం అట్టి పూజలలో భక్తులు పాల్గొని శివుని అనుగ్రహం పొందడం ఎంతో పుణ్యం ఫలమని పురాణాల్లో తెలియజేస్తున్నది. కోటి ఒక లింగం ఉన్న అల్లంపూర్ పుణ్యక్షేత్రంలోని 9 నవబ్రహ్మ ఆలయాలకు ఈ ప్రాంతం ఎంతో నిదర్శనం అని భక్తులు నమ్మకం. కోటి ఒక్క లింగాలకు నిలయం అయినా అల్లంపూర్ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకుంటే ఎంతో పుణ్యఫలం వస్తుందని భక్తులు ఇతర రాష్ట్రాల నుండి అల్లంపూర్ పుణ్యక్షేత్రం లో వెలసిన జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను కార్తీకమాసంలో దర్శించుకుంటే ఈ ప్రాంతంలో కార్తీక దీపాలను వెలిగిస్తే భక్తులు అనుకున్న కోరికలు తీరుతాయని భక్తుల యొక్క నమ్మకం.



## బెల్ట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరచిన సెంట్ మేరీస్ విద్యార్థులు

### బెల్ట్ సర్టిఫికెట్ అందించిన స్కూల్ చైర్మన్ జాన్ జోసఫ్



మిడ్జిల్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాణిపేట్ గ్రామంలో శుక్రవారం స్కూల్ విద్యార్థుల కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ జీకే మాస్టర్ చోటు ఖాన్ కరాటే ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ స్టైల్ చీఫ్ ఇలియాస్ సారథ్యంలో నిర్వహించడం జరిగింది. ఈ బెల్టు గ్రేడింగ్ టెస్ట్ కి దాదాపు 20 మంది విద్యార్థి విద్యార్థులను పాల్గొని , కాంబినేషన్స్ తస్ ,కిక్స్ పంచేస్ లిఫ్టింగ్ మిగతా విభాగాలలో,చక్కటి ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్లను సాధించారు అని ఆల్ ఇండియా సీనియర్ కరాటే మాస్టర్ ఎండి గౌస్ తెలిపారు ఈ గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా స్కూల్ చైర్మన్ జాన్ జోసెఫ్ మరియు చీఫ్ ఎగ్జాం నియర్ ఇలియాస్ చేతుల మీదుగా విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లిస్బాన్ లక్ష్మి కవిత షబానా నస్రిన్ నయనతార దేవాంజన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తపోవన్ విద్యార్థుల ప్రతిభ



కౌకుంట్ల మేజర్ న్యూస్: దేవరకద్ర నియోజకవర్గంలోని డోకూర్ సమీపంలోనీ తపోవన్ హై స్కూల్ నందు చిల్డ్రన్స్ కాంపిటీషన్ మరియు భగవద్గీత కంఠస్థ అధ్వర్యంలో నిర్వహించిన పోటీలో తపోవన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎండి. నదీమ్, అభిజ్ఞ, అభిమన్యు రెడ్డి, చేర్ కాంపిటీషన్లో మొదటి బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో తపోవన్ హై స్కూల్ ప్రిన్సిపల్ నిరంజన్ రెడ్డి, మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంలో దళితుల ఆకాంక్షలు నెరవేర్చాలి...

కల్వకుర్తి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ అధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపింది. గత ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని వాటిని నూతన ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేసి దళితుల ఆకాంక్షలు నెరవేర్చాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంతటి కాశన్న ,పులిజాల పరశురాములు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాలు భూమి పంచుతానని తొలి సంతకం చేసి అందులో రెండు శాతం కూడా దళితులకు భూమి ఇవ్వలేదన్నారు. పైగా దళితులకు ఏళ్ల తరబడిగా ఉన్న అసైన్డ్ భూములను బలవంతంగా లాక్కు%శీ%దని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బంధు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అర్హులకు అన్యాయం చేసి అనర్హులకు వారి అనుయాయులకు మాత్రమే ఫలహారంగా పంచి పెట్టారని విమర్శించారు. దళిత బంధు పథకాన్ని యధావిధిగా కొనసాగించి అర్హులకు అందించాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం దళితుల ఆకాంక్షలు నెరవేర్చడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని కాశన్న, పరశురాములు ఆశ భావం వ్యక్తం చేశారు. దళితులు ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రభుత్వం మిగులు బంజరు భూములను దళితులకు పంచాలన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేసి మండలానికి ఒక రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించి దళిత విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. 2016 నుండి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు సబ్సిడీలు పెండింగ్ లో ఉన్నాయని వాటన్ని%శీ%టిని తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సందర్భంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం చేయడం పట్ల కాశన్న, పరశురాములు హర్షం వ్యక్తం చేశారు.

## నూతన ప్రభుత్వానికి టీఎన్జీవో ఉద్యోగుల హర్షం



నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టీఎన్జీఓ నాగర్ కర్నూల్ జిల్లా అద్యక్షులు బావండ్ల వెంకటేష్, ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగులు సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా నాగర్ కర్నూల్ ఐడిఓసిలో టీఎన్జీవో ఉద్యోగులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు తాము శక్తి వంచన లేకుండా రెట్టింపు ఉత్సాహంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యలయిన సీపీఎస్ రద్దు,పిఆర్సీ ,డి.ఏ బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని ప్రతినెలా ఒకటవ తారీఖున జీతాలు వచ్చేలా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పది లక్షల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కుటుంబాల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం తో కలిసి పనిచేస్తామని ,రాష్ట్ర అభివృద్ధి కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం ఉద్యోగులుగా ప్రభుత్వంతో కలిసి సమన్వయం చేసుకుని ముందుకెళతామన్నారు. ఉద్యోగుల ఆకాంక్షల మేరకు నూతన ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పలు అనుకూల నిర్ణయాలను ప్రకటించిందని, ఆయా మ్యానిఫెస్టో అమలుకోసం, ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. నూతన ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయటంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ముందుంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణ్, కోశాధికారి ఎండి షర్ఫుద్దీన్, సహాధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, ప్రచార కార్యదర్శి ఎం సురేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు జంగయ్య ,ఆలేటి కృష్ణయ్య కృష్ణయ్య,మహిళా నాయకులు ,సరిత,జ్యోతి, అరుణాదేవి, కొల్లాపూర్ యూనిట్ అధ్యక్షులు జీకే వెంకటేష్, కార్యదర్శి సురేందర్ వివిధ శాఖల ఉద్యోగులు, టిజివోలు, 4వ తరగతి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లిని కలిసిన మహ్మదాపూర్ సర్పంచ్



పానగల్ (మేజర్ న్యూస్ ):- తెలంగాణ రాష్ట్ర మంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావును మండల పరిధిలోని మహ్మదాపూర్ గ్రామ సర్పంచ్ జయరాములు సాగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో జూపల్లి కృష్ణా రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయరాములు సాగర్ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాటు నియోజకవర్గంలో అరాచక పాలన కొనసాగిందని ఇకనుంచి మంత్రి జూపల్లి కృష్ణారావు సారధ్యంలో కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రజలకు సుపరిపాలన అందం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కోరినట్లు జయరాములు సాగర్ తెలిపారు, మంత్రి జూపల్లి కృష్ణారావు కలిసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ సాగర్, వెంకటేశ్వర రెడ్డి రఘువర్ధన్ రెడ్డి పురేందర్ సాగర్, గద్వాల నరసింహ, చిన్నపాక ప్రేమ్ కుమార్, రమేష్ సాగర్ తదితరులు ఉన్నారు.

## నర్సింహ చారికి 30 వపెళ్లి రోజు వేడుకల శుభాకాంక్షలు తెలిపిన దుశ్యంత్ రెడ్డి



నవాబ్ పేట మేజర్ న్యూస్ : నవాబ్ పేట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహ చారి 30పెళ్ళి రోజు వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి దుశ్యంత్ రెడ్డి హాజరై నర్సింహ చారి దంపతులకు శాలువా కప్పి నిండు నూరేళ్ళ కళకాలం ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలి అని ఆశీర్వదించారు. మండల కేంద్రంలో పలు గృహ ప్రవేశానికి హాజరైనారు. పోమాల కామారం గ్రామాల్లో పెళ్లిళ్లకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు యాదవ్ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య తులసి రాం నవాజ్ రెడ్డి వెంకటేష్ గౌడ్ బంక ఆంజనేయులు కుమార్ హజహర్ అలీ అంతయ్య నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## మేడికొండ పాఠశాలలో గణిత కాంప్లెక్స్‌ను నిర్వహించుకున్న గణిత ఉపాధ్యాయులు



అయిజ మేజర్ న్యూస్ : ప్రస్తుత కాలానికి అనుగుణంగా మనం బోధించే తరగతులను మార్చవలసిన అవసరం ఎంతైనా ఉంది అని కాంప్లెక్స్ మీటింగ్ లో ఉపాధ్యాయులు చెప్పుకొచ్చారు అయిజ మండలం గణిత కాంప్లెక్స్ మేడికొండ నందు ఎంఎన్ఓ రాములు గణిత ఉపాధ్యాయులనుద్దేశించి కరోనా సమయం నుండి పిల్లలు వెనుకబాటుకు కారణభూతమైన అంశాలను ప్రస్తావిస్తూ వాటిని తిరిగి పునర్భలనం చేయాల్సిన అవసరముందని, ప్రతి ఉపాధ్యాయుడు గణితంలో పూర్వభావనలు, కాన్సెప్ట్‌లను క్షుణ్ణంగా అవగాహనపరచాలని కోరడమైనది. మీకు అందుబాటులో చదివే ప్రతి విద్యార్థి దేశానికి భారమైన వ్యక్తిగా కాకుండా దేశ భవిష్యత్తును మార్చే వాడిగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది. ఈ కాంప్లెక్స్‌లో ప్రధానోపాధ్యాయులు కర్రెప్ప, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ నాగరాజు మూడు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏబివిపి జిల్లా ప్రముఖ్ గా సందు యాదగిరి ఎన్నిక



నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : ఢిల్లీలో ఈ నెల 7న ప్రారంభమైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 69వ జాతీయ మహాసభలలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఏర్పడిందని అందులో భాగంగానే నాగర్ కర్నూల్ జిల్లాకు సందు యాదగిరిని జిల్లా ప్రముఖ్ గా ఎంపిక చేసినట్లు విభాగ్ ప్రముఖ్ కర్నె రాంచందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందు యాదగిరి 1995 నుండి విద్యార్థి పరిషత్ లో కార్యకర్తగా పని చేస్తున్నార ని గతంలో పాలెం డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ గా, హాస్టల్స్ ఇంచార్జీ గా, నాగర్ కర్నూల్ బాగ్ ప్రముఖ్ గా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా విస్తారక్ గా,వనపర్తి జిల్లా వ్యవస్థా ప్రముఖ్ గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేస్తూ విద్యారంగా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రముఖ్ గా ఎన్నికైన సందు యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రముఖ్ గా నియమించి నందు కు రాష్ట్ర నాయకత్వానికి, విభాగ్ ప్రముఖ్ కర్నె రాంచందర్ కు మరియు జిల్లా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం విద్యార్థులకు తోడుగా నిలుస్తూ జిల్లాలో ఏబివిపి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు



మక్తల్, రూరల్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 5,6 తేదీలలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో జరిగిన సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడల్లో, నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ క్రీడాకారులు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ క్రీడలకు బాలికల విభాగంలో మక్తల్ శాంతి నికేతన్ పాఠశాల విద్యార్థి నులు బి. మధుప్రియ, బి. పావని, బాలుర విభాగంలో అక్షర పాఠశాల విద్యార్థి జి. జస్వంత్, స్కాలర్ స్ జూనియర్ కళాశాల విద్యార్థి ఏ .రంజిత్ కుమార్ జాతీయస్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు, తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, నారాయణపేట జిల్లా షూటింగ్ బాల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం సంతోషాన్ని వ్యక్తపరుస్తూ శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్స్ పోటీలకు ఎంపికైన బాలబాలికలు, తెలంగాణ రాష్ట్ర జట్లలో ఈ నెల 26 నుండి 29 వరకు బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నా లో జరుగు, జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం మాట్లాడుతూ, జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఏర్పాటు చేసి, సంవత్సర కాలంలో జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్ , సభ్యుల సహకారంతో 16 మందిని షూటింగ్ బాల్ జాతీయస్థాయి క్రీడలకు, ఇద్దరిని అంతర్జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు పంపినట్లు ఆయన ఆనందాన్ని వ్యక్తపరిచారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులకు మక్తల్ స్టేడియంలో మెరుగైన శిక్షణ కోచ్ రమేష్ ఇస్తున్నాడని బి.గోపాలం తెలిపారు.జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన బి .మధుప్రియ, బి. పావని, ఏ. రంజిత్ కుమార్, మక్తల్ జి. జస్వంత,నేరేడు గామ్ లను, అందుకు కృషి చేసిన కోచ్ పిఈటి, ఎస్. రమేష్ కుమారును మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి .గోపాలం, జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్, జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు సత్య ఆంజనేయులు, పి. నర్సింహ గౌడ్, కావలి శ్రీహరి, మేస్త్రి ఆంజనేయులు ,బి. రూప, బి .దీప ,సి. అబ్రిష్, బి. దామోదర్,ఎన్. రాఘవేందర్, షాబుద్దీన్, ఆంజనేయులు, సి. లక్ష్మి క్రీడాకారులు అభినందించారు.

## నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వానికి టీఎన్జీవో నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు, సంబురాలు





నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం టీఎన్జీఓ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్, ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగులు సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా నాగర్ కర్నూల్ ఐడిఓసిలో టీఎన్జీవో ఉద్యోగులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు తాము శక్తి వంచన లేకుండా రెట్టింపు ఉత్సాహంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యలయిన సీపీఎస్ రద్దు,పిఆర్సీ ,డి.ఏ బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని ప్రతినెలా ఒకటవ తారీఖున జీతాలు వచ్చేలా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పది లక్షల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కుటుంబాల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం తో కలిసి పనిచేస్తామని ,రాష్ట్ర అభివృద్ధి కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం ఉద్యోగులుగా ప్రభుత్వంతో కలిసి సమన్వయం చేసుకుని ముందువెలుతామన్నారు. ఉద్యోగుల ఆకాంక్షల మేరకు నూతన ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పలు అనుకూల నిర్ణయాలను ప్రకటించిందని, ఆయా మ్యానిఫెస్టో అమలుకోసం, ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. నూతన ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయటంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ముందుంటామని ఏ సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణ్, కోశాధికారి ఎండి షర్ఫుద్దీన్, సహాధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, ప్రచార కార్యదర్శి ఎం సురేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు జంగయ్య ,ఆలేటి కృష్ణయ్య కృష్ణయ్య,మహిళా నాయకులు ,సరిత,జ్యోతి,,అరుణాదేవి, కొల్లాపూర్ యూనిట్ అధ్యక్షులు జీకే వెంకటేష్, కార్యదర్శి సురేందర్ వివిధ శాఖల ఉద్యోగులు, టిజివోలు, 4వ తరగతి ఉద్యోగులు, పాల్గొన్నారు.

## టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డిని వెంటనే తొలగించాలి

**- బహుజనసేన జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య**



గద్వాల మేజర్ న్యూస్: గతం లోని బిఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్పీఎస్సీ చైర్మన్ గా కొనసాగిన జనార్దన్ రెడ్డిని వెంటనే తొలగించాలని బహు జనసేన జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య డిమాండ్ చేశారు. కొత్తగా కొలువుదీరిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. గత ప్రభుత్వంతో కుమ్మక్కై నిరుద్యోగ జీవితాలతో చెలగాటం ఆడి, నిరు ద్యోగులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసి అరాచకాలకు ఒడిగట్టిన టీఎస్పీఎస్సీ చైర్మన్ పై విచారణ చేసి తన పదవి నుంచి తొలగించాలన్నారు. విద్య, ఉద్యోగాల్లో అన్యాయం చేశారని, నియంతలా వ్యవహరించిన వ్యవహరించి వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేసి సక్రమంగా నిర్వహించకుండా పేపర్ లీక్ లతో ఎంతోమంది విద్యార్థులు ఇబ్బందులకు గురిచేశారన్నారు. అనేక ఆత్మ హత్యలకు కారకుడైన, టీఎస్పీఎస్సీ చైర్మన్ ను వెంటనే తొలగించాలని నూతనంగా కొలువుదీరిన ప్రభుత్వాన్ని కోరారు.

## మంత్రిని ఎమ్మెల్యేలను కలిసిన కల్వకుర్తి నాయకులు....





కల్వకుర్తి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారా యణరెడ్డి, యేన్నం శ్రీనివాస్ రెడ్డి లను శు క్రవారం కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు హైదరా బాదులోని తమ తమ నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, మరెన్నో ఉన్నత పదవులు ఆశించాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, నాయకులు శానవాజ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారులను ఆదుకోవాలి



మానవపాడు మేజర్ న్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసి ఉద్యమం చేసిన ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించి వారిని ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు బోయ నరసింహ అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పదేళ్లు దాటిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.నియోజకవర్గంలో రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ళు, పింఛను ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి



గోపాలపేట మేజర్ న్యూస్ : గోపాలపేట మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో వనపర్తి ఎమ్మెల్యే తూ డి మెగా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు మండల పరిధిలోని మున్ననూరు గ్రామానికి చెందిన జనుంపల్లి శారద గోవర్ధన్ రెడ్డి దంపతుల కూతురు కీర్తి సుష్మా రెడ్డి తరుణ్ రెడ్డి వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే వెంట గోపాలపేట కాంగ్రెస్ నాయకులు టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పేరు పలికే పహాడ్ మాజీ సర్పంచ్ సత్య శివారెడ్డి జైపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య పార్థసారథి శాంతయ్య వెంకటేష్ భాస్కర్ రావు నాగరాజు యాదగిరి కిషోర్ హనుమంతు బుచ్చన్న నాయక్ తదితరులున్నారు.

## పన్నెండవ రోజు వైభవంగా సాగిన కోటి శివలింగాల ప్రతిష్ట





కొత్తకోట మేజర్ న్యూస్ : వనపర్తి జిల్లా కొత్తకోట మండల పరిధిలోని కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో మహాసంకల్ప మహాయజ్ఞ మహిమాన్విత కోటి శివలింగాల ప్రతిష్ట కార్యక్రమంలో భక్తుల సహకారంతో శుక్రవారం పన్నెండవ రోజు వైభవోపేతంగా జరుగాయి. కార్యక్రమంలో మొదట రుద్రహోమంతో ప్రారంభమై భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో 20 శివకోటి యంత్రాలకు ఆదోని వీరశైవ ఆగమ విద్యా పీఠానికి చెందిన జగదీశ్వర స్వామి వారిచే రూద్రపారయణంతో తమ స్వహస్తాలతో ప్రతిష్ట పూజలు నిర్వహించి జన్మ ధన్యత పొందారు. అనంతరం భక్తులకు ఆలయకమిటీ తీర్థప్రసాదాలు అందచేసి అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తరుమాళ్ళమహేశ్వర్,ఆలయప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్, ఆలయ అర్చకులు జగదీష్ స్వామి, అనిల్ స్వామి, రుమాళ్ళజగధీశ్వర్ స్వామి పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగము చేసుకోవాలి



నాగర్ కర్నూల్ జిల్లా చైర్మన్ / ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సేషన్ న్యాయమూర్తి డి. రాజేష్ బాబు



నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ : జాతీయ లోక్ అదాలత్ పథకాన్ని సద్వినియోగము చేసుకోవాలని చైర్మన్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సేషన్ న్యాయమూర్తి డి. రాజేష్ బాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన న్యాయస్థానం కోర్టు హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 న జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వివిద కేసులు ఉన్న వ్యక్తులు రాజీ మార్గంగా పరిష్కరించుకోవాలని సూచించారు. సమయం వృధా కాకుండ ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ న్యాయ చట్టంను అందరు గౌరవించాలన్నారు. నియమ, నిబంధనలు పాటించాలని వివరించారు. అధికారుల సమన్వయంతో ప్రజలకు సేవలందాలని చెప్పారు. జిల్లాలో 6549 సివిల్ కేసులు ఉన్నాయని తెలిపారు. అదే విధంగా 7554 క్రిమినల్ కేసులు ఉన్నాయని చెప్పారు. 193 నాన్ బెయిల్ బుల్ కేసులు ఉన్నాయని వీరందరు వెంటనే పరిష్కారం చేసుకోవాలని 114 ఐపీఎస్, 27 ఎక్సైజ్ కేసులు 48 చెక్ బౌన్స్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. కేసులుంటే ఉద్యోగంకు ఆటంకంగా మారుతుందని జాతీయ లోక్ అదాలత్ కార్యాక్రమం ద్వారా పరిష్కరించుకోవాలని చెప్పారు. జిల్లా, హైకోర్టు, సుప్రీం కోర్టుల వరకు వెళ్లడం సమయంతో పాటు డబ్బులు కూడా కోల్పోవలసి ఉంటుందని చెప్పారు. ఇదే కార్యక్రమంలో సెక్రెటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయమూర్తిని జి. సబితా మాట్లాడుతూ వివిధ సందర్భాలలో కేసులు నమోదయిన వాళ్ళు వెంటనే రాజీపడి జాతీయ లోక్ అదాలత్ లో కేసులు లేకుండా చూడాలని అన్నారు పెండింగ్ కేసులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి పి. మౌనిక, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డీఎస్పీలు మోహన్ కుమార్, కృష్ణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



మూసాపేట్ మేజర్ న్యూస్ : మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి (%+వీ=%) దమగ్నాపూర్ గ్రామంలోని వారి నివాసానికి విచ్చేసిన సందర్భంగా జియంఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియ జేసిన, కాంగ్రెస్ ముఖ్య నాయకులు,%చీ% తిరుపతయ్య గౌడ్,ఎక్స్ ఎంపీటీసీ మహేందర్,%ఎస% సలాం,నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయ కులు శెట్టి శ్రావణ్, కార్యకర్తలు, మైనార్టీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీసు పదిలక్షల పాలసీ చెక్ అందజేత



నవాబ్ పేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మరికల్ పోస్టాఫీసులో అదే గ్రామానికి చెందినకన్నె జంగయ్య 399రూపాయల ఇన్సురెన్స్ కొనసాగిస్తున్న సందర్భంగా ఆయన ప్రమాదవశాత్తు మరణించిన తర్వాత అతనికి పది లక్షల ఇన్సురెన్స్ చెక్ ను అతని భార్య కన్నె శ్రీలక్ష్మికి పోస్టల్ అధికారులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోస్టాఫీసు అధికారులు మాట్లాడుతూ కన్నె శ్రీలక్ష్మి భర్త కీ. శే. శ్రీ కన్నె జంగయ్య %=ం%. 399/- టాటా ఏక్సిడెంట్ పోలసీ, మర్రికల్ పోస్ట్ ఆఫీస్ లో తీసుకోవడం జరిగిందని పోస్ట్ ఆఫీస్ ద్వారా లభించు ఇలాంటి చిన్న మొత్తం లో మంచి ఇన్సూరెన్స్ ప్లాన్స్ పోస్ట్ ఆఫీస్ ద్వారా అందరూ తీసుకోవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైద నాయక్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్స్ మహబూబ్నగర్ వెస్ట్ సజ్జన్ కుమార్, సీనియర్ మేనేజర్, ఇండియా పోస్ట్ పేమెన్ట్స్ బ్యాంక్, శ్రీ కురుమూర్తి, హీడ్ పోస్ట్ మాస్టర్ మహబూబ్నగర్ పోస్ట్ ఆఫీస్, మొహమ్మద్ పాశ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మర్రికల్ పోస్ట్ ఆఫీస్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేసిన మండల అధ్యక్షులు



కౌకుంట్ల మేజర్ న్యూస్: కౌకుంట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి మరియు దేవరకద్ర అధ్యక్షులు అంజల్ రెడ్డి, కలిసి దేవరకద్ర నియోజ కవర్గ ఎమ్మెల్యే జి. మధు సూదన్ రెడ్డి దమగ్నాపూర్ గ్రామంలో వారి నివాసానికి విచ్చేసిన సందర్భంగా జిఎంఆర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు దేవరకద్ర,ఇశ్రంపల్లి కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి జియం ఆర్ పై అభిమానం చాటుకున్న యువకుడు

### శ్రీశైలానికి కాలినడకన తరలి వెళ్లాడు




కొత్తకోట మేజర్ న్యూస్ : రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని దేవరకద్ర నియోజకవర్గం లో జి. మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని శ్రీశైల మల్లికార్జున స్వామి కి మొక్కుకున్న యువకుడు వారి గెలుపు పై తనకున్న అభిమానాన్ని చాటుకుంటున్నాడు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం లోని కానాయపల్లి గ్రామానికి చెందిన రాజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని శ్రీశైలం మల్లికార్జున స్వామికి మొక్కులు మొక్కాడు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం దీనికి తోడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి జి మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసేశారు. తన మొక్కును తీర్చుకునేందుకు రాజు శుక్రవారం కానాయపల్లి గ్రామం నుండి కాలినడకన శ్రీశైలంకి బయలుదేరాడు మూడు రోజు కాలినడకన శ్రీశైలానికి చేరుకొని అక్కడ మల్లికార్జున స్వామికి తన మొక్కులు చెల్లించుకుంటానని రాజు తెలిపారు. ఈ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాజు కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామంలో ప్రచారం నిర్వహించి తన వంతు పాత్ర పోషించ నాని తెలిపారు. రాజును పాదయాత్రలో కలిసిన కానాయపల్లి కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ లక్ష్మి నారాయణ, కరాటి శివ, రాజుకు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## కాటి కాపరి మృతి బాధిత కుటుంబం పరామర్శ



తెలకపల్లి మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన దాదాపు 100 సంవత్సరాల నుండి తెలకపల్లి గ్రామంలో కాటి కాపరి వృత్తిని నిర్వహిస్తూ జీవనోపాధిని పొందుతున్న కాటి కాపరి ఎల్లయ్య గురువారం అర్ధరాత్రి మరణించడంతో విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఎల్లయ్య మృతదేహం పై పుష్పగుచ్చాలు ఉంచి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, నాయకులు జీ ప్రకాష్ ,అరుణ్ రెడ్డి, బొమ్మ సాని రాముడు ,తుమ్మ రామకృష్ణ ,ఎండి పాషా, బి బక్కయ్య, శీను, భారీగారి శివ, చిలుక రఘు, బొమ్మసాని శివ, భాష ముని ,ఈశ్వర్ , రెడ్డపాకుల నిరంజన్, ముద్దమొని రాములు కురుమయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్1 మృత దేహంపై పుష్పగుచ్చాలు ఉంచుతున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## ఘనంగా నాగదేవత విగ్రహ ప్రతిష్ఠాపన



మక్తల్,రూరల్ మేజర్ న్యూస్: మఖ్తల్ పట్టణంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. అర్చకులు తిప్పయ్యస్వామి దంపతుల చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు. హెూమం, పూర్ణాహుతి, విగ్రహానికి అభిషేకం, మంగళహారతి, ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆ తర్వాత ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సుజాత టీచర్, భవాని, మల్లప్ప, భువన, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్రికులను సన్మానించిన కౌన్సిలర్ కో ఆప్షన్ సభ్యులు



కొత్తకోట మేజర్ న్యూస్ : కొత్తకోట మున్సిపాలిటీ లోని 15వ వార్డు కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్ నివాసంలో శుక్రవారం ఉమ్రా యాత్రకు వెళ్తున్న జామె మసీదు ఖతీబ్ ఇమాం, హజ్రత్ అస్లమ్ , జావిద్ మౌల్వి సాబ్ లను రహెమానియా మసీదు నిర్వాహకులు అలీం, కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్ తో పాటు కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్,పట్టణ మైనారిటి ఉపాధ్యక్షులు తాజ్,పట్టణ మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎండి షకీల్,కూల్ డ్రింక్స్ నిర్వాహకులు అలీ బాబా, ఎం ఐ ఎం సోషల్ మీడియా వారియర్ నవీద్,15వ వార్డు ప్రచార కార్యదర్శి ఎండి పర్వేజ్ తదితరులు పాల్గొని ఉమ్రా యాత్రకులైన మౌలానా అస్లం జావిద్ ,ఎండి అలీమ్ లను శాలువతో పూల మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి పవిత్ర ఉమ్రా యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

## చేడు వ్యసనాలకు అలవాటుపడి జీవితాలను నాశనం తీసుకోవద్దు

### - న్యాయ మూర్తి గంట కవితాదేవి



గద్వాల మేజర్ న్యూస్: యువత చేడు వ్యసనాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం తీసుకోవద్దని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, పిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి అన్నారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్యర్యంలో శు క్రవారం మధ్యాహ్నం స్థానిక జ్ఞానవిభ జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని, ఇప్పటి నుండే తము భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలన్నారు. ఉన్నత లక్ష్య సాధన దిశగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది డి. లక్ష్మన్న, కళాశాల ప్రిన్సిపాల్ రవిశంకర్, లెక్చరర్లు, డీఎల్ఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ -సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) : బొంగుళూరులోని కళ్యాం జంగారెడ్డి గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో రేపు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నిర్ణయం మేరకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్‌లు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడికి అస్వస్తత- పరామర్శించిన ఎమ్మెల్యే



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, సుద్ధపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ శీతాకాల వాతావరణంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుకు అహర్నిషలు కృషిచేసి అస్వస్తతకు గురయ్యారు. ఈమేరకు 5రోజులపాటు హైద్రాబాద్ పయనీర్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి పొందుతున్న వై.వి. గౌడ్‌ను శుక్రవారం మాడ్గుల మండల కాంగ్రెస్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి కల్వకుర్తి నూతన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించినట్లు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వై.వి గౌడ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని అండగా తామున్నామని వై.వి గౌడ్ సతీమణి సుద్ధపల్లి మాజీ సర్పంచ్ యాచారం స్వరూప గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు యాచారం రాజేశ్ గౌడ్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భరోసా ఇచ్చినట్లు ఆయన వివరించారు.ఎమ్మెల్యే కసిరెడ్డి వెంట కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారని సత్యం గౌడ్ తెలిపారు.

# నేటి నుండి టిఎస్ ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం...

**పల్లెవెలుగు, ఆర్డినరి, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాలు..**

మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 8)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆరు గ్యారెంటీలలో భాగంగా శనివారం నుండి మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్‌లకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ప్రకటించింది. ఈ సందర్భంగా బస్ బవన్‌లో ఉన్నతాధికారులతో కలిసి టీ ఎస్ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మార్గదర్శకాలను వివరించారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో శనివాసం మధ్యాహ్నం 1.30నిమిషాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సిఎం. ప్రారంభించగానే మధ్యాహ్నం 2గంటల నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణం మహిళలకు అందుబాటులో వస్తుందని అన్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటి ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచితంగా ఉంటుందని, కేవలం తెలంగాణ రాష్ట్ర నివాసిత మహిళలకే ఉచిత ప్రయాణం వర్తింపు అని అన్నారు. స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తుంపు కార్డులు కండక్టర్లకు చూపించాలని అన్నారు. కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి పరిమితులు లేవని అన్నారు. ప్రయాణించే ప్రతి మహిళలకు జిరో టికెట్ మంజూరు చేయబడుతుందని అన్నారు.

# బైకులను దొంగ రిమాండ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 8) ః మద్యానికి బానిసై బైకులను దొంగిలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.... నందిగామ మండలం చేగూర్ గ్రామానికి చెందిన గూడూరు రాజు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసై డ్రైవింగ్‌లో వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు, త్రాగడానికి సరిపోకపోవడంతో ఎలాగైన డబ్బు సంపాదించాలనే దురుద్దేశ్యంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు.అప్పటి నుండి చేవెళ్ల చుట్టూ ప్రక్కల గ్రామాల్లో రోడ్లపై పార్క్ చేసిన బైకుల ప్లగ్ వైర్ కట్ చేసి బైక్‌ను స్టార్ట్ చేసి అక్కడి నుండి తీసుకెళ్లి తన తండ్రి పని చేసే దేవునిఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో తన స్వగ్రామమైన చేగూర్ గ్రామంలో ఎవరికి అనుమానం రాకుండా దాచిపెట్టాడు. ఎవరికి అనుమానం రాకుండా అమ్ముకోవాలని శుక్రవారం ఉదయం దొంగిలించి బైకులలో ఒక బైక్‌పై వెళ్తుండగా రాజేంద్రనగర్ పోలీస్‌సహకారం చేవెళ్ల పోలీసులు రాజు అనే వ్యక్తిని పట్టుకుని విచారించగా అతని వద్ద మొత్తంగా 9 వేరు వేరు బైకులను స్వాదీన పర్చుకుని రిమాండ్‌కు తరలించారు. చేవెళ్ల, షాబాద్, షాద్‌నగర్, మహబూబ్‌నగర్, రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో రాజుపై కేసులు నమోదు అయ్యాయి. వాహనదారులు తమ వాహనాలను సురక్షిత ప్రాంతంలో పార్క్ చేసుకుని సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. దొంగల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

- శాల్వోతో ఘనంగా సన్మానం
- ఆనందోత్సవంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 08)ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి యాచారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు కలిసి తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యాచారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్. ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్ నాయక్. ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు .కార్యకర్తలు. ఆనంద ఉత్సవంలో స్వీట్లు పంపిణీ చేశారు. రంగన్న గెలువు పేద ప్రజల కోసం నిలువెట్టు అద్దమన్నారు. ప్రతి ఒక్కరికి గూడు నీడ ఉద్యోగాలు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల్ భాస్కర్. ముత్యాల వెంకటరెడ్డి. ఇటికల లక్ష్మారెడ్డి. మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్. రాజిరెడ్డి. మంతన్ గౌరెల్లి యువ నాయకులు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# గడ్డం ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 08); నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీ స్పీకర్ గా నియమితులైన వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో నియంతృత్వ ధోరణి కాకుండా ఫ్రెండ్లీ గవర్నమెంట్ గా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండబోతుందని అన్నారు. నియంత లకు నియంతృత్వాని కి కాంగ్రెస్ పార్టీలో చోటు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు యువకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం రావడంతో కాంగ్రెస్ శ్రేణుల హర్షం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 08): తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ప్రమాణ స్వీకారం చేయడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దిలీప్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రవి, గణేష్, అంజయ్య, చంద్రారెడ్డి,యాదయ్య పాల్గొన్నారు.

## 15న మాడ్గుల మండల జనరల్‌బాడీ సమావేశం

**– మాడ్గుల ఎంపిడిఓ రాఘవులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): మాడ్గుల మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 15న నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాఘవులు తెలిపారు. ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి అధ్యక్షతన ఉదయం 10–30గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో మండలంలోని అన్ని ప్రభుత్వశాఖల ప్రగతి నివేదికలను సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ సమావేశానికి జిల్లాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, మండలంలోని అన్ని గ్రామాల ఎంపిటిసి సభ్యులు, మండల కో–ఆప్షన్ సభ్యులతో పాటు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, సింగిల్‌విండో చైర్మన్, ఆమనగల్లు మార్కెట్‌కమిటి చైర్మన్‌లు సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు. అదే విధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలతో నిర్ణీత సమయానికి సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఎంపిడిఓ రాఘవులు పేర్కొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి


వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : వనపర్తి నియోజకవర్గంలో జరిగిన పలు శుభ కార్యాలకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై ఆశీర్వదించారు. పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన బాలు (బాలరాజు) నూతన గృహప్రవేశ వేడుకకు ఆయన హాజరయ్యారు.అదే విధంగా గోపాల్ పేట మండలంలో పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వదువరు లను ఆయన ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొనీ తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం గ్రామస్తులతో కాసేపు మాట్లాడారు.కార్యక్రమంలో పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్.. అమ్మపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్, వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, చీకరు చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ, ముందరి తండా సర్పంచ్ జయంతి, పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్, నాయకులు పుట్ట మోని నారాయణ, సుదర్శన్, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అయిజ మండలంలో జిన్నింగ్ మిల్లులు, రైస్ మిల్లులు తనిఖీలు నిర్వహించిన అధికారులు


అయిజ మేజర్ న్యూస్ : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలో ఈరోజు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఐజ మండలంలో జిన్నింగ్ మిల్లులు, రైస్ మిల్లులు తనిఖీలు నిర్వహించడం జరిగింది. తనిఖీల్లో భాగంగా పత్తి జిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్న బాల కార్మికుల్ని గుర్తించి అధికారులు జిల్లా బాలల సంరక్షణ కేంద్రం కు తరలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చిన్న పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయించడం చట్టపరంగా నేరమని వారి యొక్క శారీరక స్థితి పనిచేయడానికి ఆ వయసులో ఎదిగిలేకుంటదని కాబట్టి చట్టాన్ని అనుసరిస్తూ ఖచ్చితంగా చట్టపరంగా తగిన వయస్సు ఉన్నవారినే మిల్లులలో పనిచేయించుకోవాలని మిల్లు యజమానులకు తెలిపారు. కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ జిల్లా బాలల సంరక్షణ విభాగం ఓ ఆర్ డబ్ల్యు లక్ష్మీదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ నుంచి లక్ష్మి,పోలీస్ శాఖ నుండి హనుమంతు పిసి శేషన్న పిసి లు పాల్గొన్నారు.

### బాలకార్మికురాలైన బాలికను గుర్తించి వారిని బాలల సంరక్షణ కేంద్రం కు తరలించిన అధికారులు





### టీ కొట్టు హన్మంతన్నను సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్


హైదరాబాద్, మేజర్‌న్యూస్: సిపిఐ పార్టీ ఆఫీసు దగ్గర 25 ఏళ్ల క్రితం ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నిత్యం టీ తాగిన విషయాన్ని గుర్తు పెట్టుకుని హన్మంత్ అన్న దగ్గర టీ తాగిన మంత్రి పొన్నం ప్రభాకర్. అనంతరం ఆయనతో కొద్దిసేపు ముచ్చటించి, యోగ క్షేమాలు తెలుసుకొని, నాటి నుండి నేటి వరకు టీ కొట్టు నడుపుకుంటున్న హన్మంతన్నను అభినందించి, హన్మంతన్నకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈసందర్భంగా ఇన్నాళ్లయినా తనను మరిచిపోకుండా అందులోనూ మంత్రి స్థానంలో ఉండి కూడా ఈ హన్మం తన్నను గుర్తించి మరలా టీ తాగడానికి వచ్చినందుకు ఆనందంతో మనసు ఎంతో ఉప్పొంగిపోతుందని హన్మంతన్న తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## సికింద్రాబాద్ డివిజన్ వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశం


హైదరాబాద్, మేజర్‌న్యూస్: డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (డిఆర్ యుసిసి), సికింద్రాబాద్ డివిజన్ సమావేశం శుక్రవారం సికింద్రాబాద్‌లోని సంచాలన్ భవన్‌లో జరిగింది.. ఈ సమావేశానికి సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ అధ్యక్షత వహించారు. డిఆర్‌యుసి కమిటీలో మొత్తంగా 13 మంది సభ్యులకుగాను 6 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నవంబర్, 2023 వరకు సికింద్రాబాద్ డివిజన్ సాధించిన విజయాలను సికింద్రాబాద్ డివిజన్ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి భరతేష్ కుమార్ జైన్ సభ్యులకు వివరించారు. ప్రయాణీకుల సౌకర్యాలకు సంబంధించిన పనుల పురోగతిలో ఉన్న వివిధ ప్రాజెక్టుల అభివృద్ధి గురించి సభ్యులకు వివరించారు.డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పలు పనులు పూర్తి చేసేందుకు డివిజన్ చేస్తున్న కృషిని అభినందించారు.

## జనవాసాల మధ్య ఉన్న వైన్స్ షాప్ తొలగించాలి

### ఎల్బీనగర్ బిఎస్‌పి ఇన్‌చార్జ్ జక్కా యాదగిరి


వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని జైపురి కాలనీలో జనవాసాల మధ్య ఏర్పాటు చేసిన వైన్స్ షాప్‌ను తొలగించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎస్‌పి ఇన్‌చార్జ్ జక్కా యాదగిరి డిమాండ్ చేశారు. జనవాసాల మధ్య మద్యం షాప్ ఉండడం వల్ల స్తానికులకు ఇబ్బందిగా మారిందని, కాలనీలకు వెళ్లే ప్రధాన రహదారి కావడం వల్ల ముఖ్యంగా మహిళలు, యువత తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఈ వైన్స్‌ను తొలగించాలన్నారు. తక్షణమే ఈ వైన్స్‌ను జనవాసాల మధ్య నుండి బండ్లగూడ మెయిన్ రోడ్డుకు తలరించాలని ఈ సందర్భంగా జక్కా యాదగిరి సూచించారు. ఈకార్యక్రమంలో గువ్వల సాయి రామక్రిష్ణ ముదిరాజ్, వేముగంటి సంపత్, కట్ల కుమార్, ఆనగల్ల స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎల్లవేళలా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను పరిష్కరించాలని వారు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.


నిరుద్యోగ విద్యార్థులు తల పెట్టిన నిరుద్యోగుల విజయోత్సవ ర్యాలీ అశోక్ నగర్ చౌరస్తా నుండి సిటీ సెంట్రల్ లైబ్రరీ, చిక్క డ్పల్లీ వరకు జరిగినది.విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ ర్యాలీ లో ప్రొఫెసర్ కోదండరామ్ సార్ గారు, విశ్రాంత ఐఏఎస్ అకునూరి మురళి గారు మరియు ఇతర విశ్రాంత ఐఏఎస్ అధికారులు పాల్గొని సిటీ సెంట్రల్ లైబ్రరీ లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైనారు.ఈ సమావేశానికి హాజరైన ప్రొఫెసర్ కోదండరామ్ గారిని మరియు ఇతర విశ్రాంత ఐఏఎస్ అధికారులను కలిసిన తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు అయోధ్య వారిని కలిసి సన్మానించారు. ఈ సమావేశములో గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సమస్యల గురించి తెలియ జేయడం జరిగినది. ఈ కార్యక్రమములో హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ ఉద్యోగి సుకేష్ కుమార్ గారు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి శ్రీకాంత్ పాల్గొనడం జరిగినది.ముషీరాబాద్ మేజర్ న్యూస్

## హైదరాబాద్ ఆఫీస్ సెక్టార్ లో 2023 - 25 నాటికి 35 - 38 మిలియన్ల చదరపు అడుగుల వ్యాపార పార్కుల స్థాపన

హైదరాబాద్, మేజర్‌న్యూస్:భారత దేశంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సంస్థ అయిన సీబీఆర్ఈ సౌత్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు తన నివేదికను ప్రకటించింది. ఇప్పటి నుంచి రాబోయే రోజుల వరకు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఫలితాలను వెల్లడించింది. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ అభివృాఎద్ధి దశలు, ఆఫీస్, రెసిడెన్షియల్ సెక్టార్ల సమాచారాన్ని ఈ నివేదిక తెలియజేస్తుంది. ఈ నివేదిక ప్రకారం.. రాబోయే రెండు మూడు ఏళ్లలో హైదరాబాద్ లో సుమారు 35 – 38 మిలియన్ల అదనపు లే అవుట్లు వేయడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ప్రాథమిక, సూక్ష్మ మార్కెట్లలో అధిక నాణ్యత కలిగిన వ్యాపార పార్కులు రాబోతున్నాయి. ఔట్ సోర్సింగ్ కేంద్రాలు, బ్యాంక్, ఆఫీసులు, పరిశోధనా, అభివృాఎద్ధి సౌకర్యాలు, ప్రాంతీయ ప్రధాన కార్యాలయాలు రానున్నాయి. కార్యాలయ స్థలాలకు పెరుగుతున్న డిమాండ్ దృాఎష్ట్యా 2019 నుంచి నగర కారిడార్ లో గణనీయమైన పెరుగుదలకు దారి తీసింది.

## కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉంది...

# ఆందోళన పడొద్దు

- కార్యకర్తల సంక్షేమానికి నాయకులు సమన్వయంతో పనిచేయాలి -మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి..



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉందని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన పడోద్దని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ కార్యకర్తల సంక్షేమానికి నాయకులు బాధ్యత యుతంగా,సమన్వయంతో పని చేయాలన్నారు. అక్కడికి వచ్చిన ప్రజల సమస్యలు తన దృష్టికి తెగా అధికారులు,నాయకులకు పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఅర్ ఆరోగ్యం పట్ల కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేయగా మంత్రి స్పందిస్తూ కె.సి.అర్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎవ్వరు ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, ఎంపీపీ కృష్ణా నాయక్,మీడియా కన్వీనర్ నంది మల్ల అశోక్,శ్యామ్, కౌన్సిలర్స్ బండారు కృష్ణ,పాకనాటి. కృష్ణ, కంచెరవి,నాగన్న యాదవ్, సమధ్,నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, చెన్న రాములు,గంధంపరంజ్యోతి, ఎల్ ఐసీ కృష్ణ యాదవ్. రహీమ్ తో పాటు కోట. శేఖర్,జె. ఎ.సి వేణుగోపాల్,గులాం ఖాదర్ ఖాన్, జహీబ్ ,పాషా, అస్లాం, ఆరీఫ్, నందిమల్ల రమేష్, ఎం.డి.గౌస్,గంధం.విజయ్, డ్యానియల్,చిట్యాల.రాము,బాలరాజు,కార్తిక్,తోట. శ్రీను,సోషల్ మీడియా కన్వీనర్ నంది మల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుడిగా కాదు..సేవకుడిగా పని చేస్తా



- ప్రజా దీవెనతోనే ఎమ్మెల్యేగా గెలిచా
- అవినీతి అరాచక పాలనను తరిమికొట్టారు
- కాంగ్రెస్‌తోనే ప్రజా పాలన
- ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి వెల్లడి



చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ : పాలకుడిగా కాకుండా నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మండలంలోని ధమగ్నాపూర్ లో తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు .నా గెలుపుకు అహర్నిశలు కష్టించి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉంటానన్నారు.రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలన అందించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు తరిమికొట్టారన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు ,మహిళలు ఆశీర్వాదంతోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని అని తెలిపారు.సీఎం గారు రేవంత్ రెడ్డి ప్రమాణం చేసిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలపై తొలి సంతకం చేశారన్నారు.సోనియాగాంధీ పుట్టినరోజు నాడు 6 గ్యారంటీలలో రెండు గ్యారెంటీ లైన ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.మిగతా నాలుగు పథకాలను త్వరలోనే అమలు చేస్తామన్నారు.కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని ఆయన తెలిపారు . రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు.కెసిఆర్ ప్రభుత్వం లో పార్టీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజలను మోసం చేశారని ఆయన దుయ్యబట్టారు.నియోజకవర్గంలో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణంలో అవినీతి జరిగినట్టు తెలిసిందని ఈ అవినీతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు.గ్రామాలలో నాసిరకంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తామన్నారు.నియోజకవర్గంలో ఇకనుంచి నాణ్యమైన అభివృద్ధి పనులకు అధికారులు సహకరించాలని ఆయన సూచించారు.నియోజకవర్గంలో వారంలో ఐదు రోజులు గుడ్ మార్నింగ్ దేవరకద్ర పేరిట గ్రామాలను ఎంపిక చేసుకొని అధికారులతో కలిసి పర్యటిస్తామని తెలిపారు.కాంగ్రెస్తోనే ప్రజాపాలన కొనసాగుతుందని ఆయన తెలిపారు.జిల్లా వాసి అయినా సీఎంగా రేవంత్ రెడ్డి ఎంపిక చేసి నియమించడంపై ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే ,సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ లకు జిల్లా ,నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.సీఎం సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.అంతకుముందు ఎమ్మెల్యేగా గెలిచి మొట్టమొదటిసారిగా తన సొంత గ్రామానికి రావడంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అధికారులు తరలివచ్చి ఎమ్మెల్యేను పూలమాల, శాలువాలతో సత్కరించారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, అడ్డాకుల, మూసాపేట ఎంపీటీసీలు శకుంతల, సంతోషి , అనిల్ రెడ్డి, ఎద్దుల మధుసూదన్ రెడ్డి రఘుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విధులలో నిర్లక్ష్యం తగదు



మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ : జిల్లాలోని మహబూబ్నగర్ అర్బన్ మరియు రూరల్ మండలాల సాంఘిక శాస్త్ర ఉన్నత పాఠశాలల కాంప్లెక్స్ సమావేశము జడ్పిహెచ్ఎస్ బోయపల్లి కాంప్లెక్స్ లో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సి కవిత అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమగ్ర శిక్ష సెక్టోరల్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దుంకుడు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం అందరు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. ఆప్ లో ప్రతినెల విద్యార్థుల ఉన్నతికి సంబంధించి ప్రగతిని అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సమావేశాలకు హాజరుకాని ఉపాధ్యాయుల వివరాలనుజిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆదేశాలతో తగు చర్యలు తీసుకోనున్నట్టు తెలియజేశారు.ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు వారి పాఠశాలలో జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమాల , సమాచారాన్ని అందించాలన్నారు. జిల్లాలో బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ ను గుర్తించి వారికి ప్రత్యేక ప్రోత్సాహాలను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ రతన్ పాండురంగ , సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు చెన్నయ్య , రిసోర్స్ పర్సన్ లింగస్వమి ,సిఆర్పి కే శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

- డీఈఓ గోవిందరాజులు



నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేస్తూ వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని డీఈఓ గోవిందరాజులు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో భాగంగా ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ సమీక్ష సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ సమగ్ర శిక్షణ ద్వారా స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌ను ప్రతి ఉపాధ్యాయుడు డౌన్‌లోడ్ చేసుకొని విద్యార్థి వారీగా ప్రారంభ పరీక్ష గ్రేడ్‌లు అప్‌లోడ్ చేసి ప్రతి నెలా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ప్రగతిని యాప్‌లో నమోదు చేయాలన్నారు. బోధన విషయంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫేషియల్ రికగ్నేషన్ హాజరు వ్యవస్థ ద్వారా విద్యార్థుల హాజరు శాతాన్ని నమోదు చేయాలన్నారు. సెక్టర్ల అధికారి షర్ఫుద్దీన్, హెడ్మాస్టర్ సిద్ధిక్ హుస్సేన్ స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్



జడ్చర్ల మేజర్ న్యూస్ : విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని మహబూబ్నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ సూచించారు. శుక్రవారం జడ్చర్లలో ఏర్పాటుచేసిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సామర్థ్యాల వారీగా బోధించాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచనలు చేశారు. సమావేశంలో మండల విద్యాధికారి మంజుల, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.